



పడవపై వెళుతూ అడవులను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీలు (ఫైల్)



ధర్బరేవు డ్రెయిన్‌కు ఇరువైపులా పెరిగిన మడ అడవులు

మడ అడవులు మాయం

ఒకప్పుడు గోదావరి పరీవాహక ప్రాంతానికి ఇరువైపులా పచ్చని చెట్లు కనిపించేవి. ఉప్పుటేర్ల పాయిలకు ఇరువైపులా కూడా ఇదే రీతిలో గుబురుగా చెట్లు ఉండేవి. పడవలపై వెళుతుంటే.. కొబ్బరి చెట్ల అందాలతో పాటు మడ అడవులు ప్రకృతి సౌందర్యం దర్శనమిచ్చేది. నేడు ఈ అడవుల విస్తీర్ణం జిల్లాలో తగ్గిపోయింది. చాలాచోట్ల చెట్లు నరికివేశారు. కొన్నిచోట్ల చెరువులు తవ్వేశారు. భూమి కోత పెరిగింది. గట్లు కూడా ప్రవాహానికి కుదించిపోతున్నాయి. దీనిపై జిల్లా అధికారులు దృష్టి సారించారు.

ఒకప్పుడు గోదావరి, ఉప్పుటేర్లకు ఇరువైపులా అడవులు

- ఆక్వా రాకతో తగ్గిన విస్తీర్ణం
- అడవుల నరికివేతతో చాలా చోట్ల గట్లు కోతకు గురి
- మళ్లీ మడ అడవుల సంరక్షణకు జిల్లా అధికారుల ప్రత్యేక దృష్టి

నరసాపురం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : మడ అడవులను పెంచి గట్ల కోతకు అడ్డుకట్ట వేయాలని జిల్లా అధికారులు యోచిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం కలెక్టర్ నాగరాణి గోదావరిలో పడవపై వెళ్లి మడ అడవులను సందర్శించారు. మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో ఈ అడవుల విస్తీర్ణాన్ని తనిఖీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే అటవీశాఖ నుంచి పాత రికార్డులను రప్పించారు. ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయోనన్న వివరాలు సేకరిస్తున్నారు.

అధికారుల ప్రత్యేక దృష్టి..

గతంలో నరసాపురం సబ్ కలెక్టర్‌గా పని చేసిన సూర్యతేజ ఈ అడవులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వీటిని సంరక్షిస్తే సముద్ర కోతకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వానికి నివేదించారు. గతంలో ఈ మూడు మండలాల్లో సుమారు మూడు వేల ఎకరాల వరకు మడ అడవులు ఉండేవని, అయితే ప్రస్తుతం వాటి విస్తీర్ణం తగ్గిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ నాగరాణి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రకృతి ప్రసాదించిన ఈ అడవులతోనే భూమి కోతను అడ్డుకట్ట వేసి మరింత సంరక్షించాలని నిర్ణయించారు. దీనివల్ల పర్యావరణాన్ని కూడా కాపాడవచ్చని భావించారు. ఈ అడవుల విస్తీర్ణాన్ని గుర్తించి ఎక్కడెక్కడ మళ్లీ అడవుల్ని పెంచాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే నాలుగు రోజుల క్రితం నరసాపురం మండలంలో గోదావరి పరివాహక ప్రాంతం, ధర్బరేవు ఉప్పుటేర్లు ప్రాంతాల్లోని విస్తరించిన అడవుల్ని పడవపై వెళ్లి కలెక్టర్ నాగరాణి పరిశీలించారు. త్వరలో మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో ఆమె పర్యటనకు సిద్ధమవుతున్నారు. అధికారులు అడవులపై దృష్టి పెట్టడంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

ఆక్వా చెరువుల రాకతో తగ్గిన అడవులు



2000 సంవత్సరానికి పూర్వం వరకు ఈ మొక్కల జోలికి ఎవరూ వెళ్లలేదు. ఆక్వా చెరువుల రాకతో ఈ మడ అడవులు అంతరిస్తూవచ్చాయి. ఉప్పునీటితోనే చెరువులు లాభసాటిగా ఉండడంతో చాలామంది అక్రమార్కుల కన్ను ఈ అడవులపై పడింది. నది, ఉప్పుటేర్ల పరీవాహక ప్రాంతాల్లో ఈ చెట్లను నరికేసి చెరువులుగా మార్చేశారు. దీంతో అడవుల విస్తీర్ణం తగ్గింది. ప్రస్తుతం అధికారుల లెక్కల ప్రకారం నరసాపురం మండలంలోని రాజులంక నుంచి ధర్బరేవు వరకు ఉన్న ఉప్పుటేరు పాయికి ఇరువైపులా అడవులు సంరక్షణగా ఉన్నాయి. కొన్నిచోట్ల మాత్రం ఆక్రమణలు జరిగాయి.

ఉప్పునీటిలోనే పెరుగుతాయి

- సాధారణంగా ఉప్పునీరు ఉన్న ప్రాంతాల్లో పెద్దపెద్ద వృక్షాలు పెరగవు. అయితే సముద్రం, ఉప్పుటేరు ప్రాంతాల్లోనే ఈ చెట్లు పెరుగుతా యి, ప్రత్యేకంగా పెంచనవసరం లేదు.
- చిన్న కొమ్మ విరిచి ఉప్పునీళ్ల ప్రవహించే ప్రాంతంలో నాటితే చాలు అవి చెట్లుగా మారిపోతాయి. మొక్కవేర్లు పెద్దపెద్ద కాండాలుగా బయటకు కనిపిస్తాయి.
- నది లేదా సముద్ర ప్రవాహానికి కోతకు గురికాకుండా భూమిని రక్షించేందుకు ఈ చెట్లు ఎంతగానో దోహదపడతాయి.
- విజ్జేశ్వరం నుంచి గోదావరి పాయిగా వీడి సముద్రంలో కలుస్తోంది. ఈ కారణంగా నరసా పురం మండలం బియ్యపుతిప్ప నుంచి అచంట మండలం వరకు నీరు ఉప్పుగానే ఉంటుంది. ఈకారణంగా చించినాడ నుంచి బియ్యపుతిప్ప వరకు నదికి ఇరువైపులా ఈ మొక్కలు పుట్టుకొచ్చాయి.
- నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో సుమారు మూడు వేల ఎకరాలపైనే మడ అడవులు విస్తరించి ఉండేవని అధికారులు లెక్క.
- ఆ స్థాయిలో ఈ అడవులు కనిపించడం లేదు. దీనిపై అధికారులు దృష్టి పెట్టడంతో కబ్జాదా రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

ఆరోగ్య కేంద్రాల సేవల్లో 'పశ్చిమ' ఫస్ట్



లంకలకోడేరు పీహెచ్‌సీలో వైద్యుల సేవలు (ఫైల్)

భీమవరంటౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న సేవలు, పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలకు పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో 34 పీహెచ్‌సీలు, 18 పట్టణ ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని. వీటిలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సేవలందిస్తున్నారన్నారు. వీరితోపాటు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ల్యాబ్ టెస్టులు, ఫార్మసీ, లేబొరేటరీ రూమ్, ఆపరేషన్ థియేటర్ మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. రోగులకు అన్ని రకాల మందులు, రక్త పరీక్షలు ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నారన్నారు. గర్భిణులకు వైద్య సేవలు, టీకాలు, సాధారణ ప్రసవాలు నిర్వహించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, కుక్క, పాము కాటుకు వ్యాక్సిన్లు, టీబీ వ్యాధిగ్రస్తులకు మందులతో పాటు పోషకాహారం నిమిత్తం నెలకు రూ.వెయ్యి చొప్పున ఆరు నెలల వరకు ఆర్థిక సాయం తదితర సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య కేంద్రాలలో లభించు సేవలు, పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, అత్యుత్తమ సేవలు అందించడంలో మెరుగైన ప్రదర్శనల వల్ల జనవరిలో రాష్ట్రంలోనే జిల్లా మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని శుక్రవారం ఆమె అభినందించారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

జాలిపూడి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ఏలూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు రూరల్ మండలం జాలిపూడి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జిల్లా పంచాయతీశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీలో నిధులు పక్కదారి పట్టడంతో పాటు సుమారు రూ.22 లక్షలు మేర దుర్వినియోగం తదితర ఆరోపణలు రావడంతో ఇటీవల డీఎల్‌పీవో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో నిధులు దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారించారు. డీపీవోకు నివేదికను అందజేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిధులు దుర్వినియోగంలో సర్పంచ్ వి.బి నవ్య చెక్ పవర్‌ను ఇటీవల రద్దు చేశారు. అయితే తనకు ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా చెక్ పవర్‌ను రద్దు చేశారంటూ హైకోర్టును ఆశ్రయించడంతో చెక్ పవర్‌ను పంచాయతీ అధికారులు పునరుద్ధరించారు. కాగా చెక్ పవర్ ఇచ్చిన వెంటనే నిధులు దుర్వినియోగం వ్యవహారంలో మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీస్ ఇవ్వడం విశేషం.

పన్నులు చెల్లించకుంటే కుళాయి కట్

- మునిసిపాల్టీల్లో మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు
- ఎస్‌ఎంఎస్‌లతో సమాచారం.. వార్డుల్లో మైక్‌లతో ప్రచారం
- సచివాలయాల వారీగా ప్రత్యేక టీమ్‌లు
- మార్చి నెలాఖరుకు నూరు శాతం వసూళ్లకు చర్యలు



భీమవరం టౌన్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో ఆస్తి పన్నుల వసూళ్లపై మునిసిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఈ మేరకు భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు మునిసిపల్ అధికారులకు ఆదేశాలు అందాయి. అనుకున్నంత స్థాయిలో వసూళ్లు లేకపోవడంతో డీఎంఏ సంపత్‌కుమార్ పలు సూచనలు చేశారు. గురువారం నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో మునిసిపాల్టీల వారీగా పన్ను వసూళ్లపై ఆరాతీశారు. 'ఈ ఆరు మునిసిపాలిటీల్లో రూ.98.26 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.44.27 కోట్లు పన్నులు వసూలయ్యాయి. ఇంకా రూ.53.71 కోట్లు రావాల్సి వుంది. వీటి వసూలుకు సచివాలయాల వారీగా సిబ్బందిని టీమ్‌లుగా వేసి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి. ఎంత చెల్లించాలో సంబంధిత యజమానులకు ఎస్‌ఎంఎస్ ద్వారా తెలియజేసి, అన్ని వార్డుల్లోనూ మైక్ ద్వారా ప్రచారం చేయాలి. స్పందించని మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలి. అప్పటికీ స్పందించని వారికి కుళాయి కనెక్షన్‌లు తొలగించాలి' అని ఆదేశించారు.

మునిసిపాల్టీల వారీగా రూ.కోట్లలో

మునిసిపాల్టీ	మొత్తం డిమాండ్	వసూలైంది	రావాల్సింది	శాతం
భీమవరం	34.95	14.93	19.91	42.72
పాలకొల్లు	12.01	4.73	7.31	39.38
తాడేపల్లిగూడెం	19.68	9.29	10.32	47.19
తణుకు	18.99	9.93	8.96	52.42
నరసాపురం	9.37	3.96	5.40	42.27
ఆకివీడు	3.26	1.43	1.81	44.23



భీమవరంలో టిడ్కో ఇళ్లు

టిడ్కో రుణ భారం ప్రభుత్వానిదే

- ఎన్‌పీఏ జాబితాలో లబ్ధిదారులు
- బ్యాంకుల వారీగా వివరాల సేకరణ
- ఇప్పటికే టిడ్కో నుంచి నివేదిక

(భీమవరం-ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు ఏపీ టిడ్కోకు వెంటాడుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై రుణ భారం పడుతోంది. ఇళ్లు అప్పగించకుండా రుణాలు మంజూరు చేసిన వైసీపీ ప్రభుత్వం నిధులను సొంత అవసరాలకు వినియోగించుకుంది. కాంట్రాక్టర్లకు చెల్లించలేదు. పైగా రెండో దశ టిడ్కో ఇళ్ల నిర్మాణంపై ఏజన్సీని ఉద్దేశపూర్వకంగా దూరం పెట్టింది. చివరకు రుణాలు మంజూరైన లబ్ధిదారులు వాయిదాలు చెల్లించకపోవడంతో బ్యాంకులు గగ్గోలు పెడుతున్నాయి. లబ్ధిదారులను నాన్ పర్‌పార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ) జాబితాలో పెడుతున్నాయి. దీనివల్ల లబ్ధిదారుల సిబిల్ స్కోర్ పడిపోతోంది. బ్యాంకుల్లో ఎన్‌పీఏ ఆస్తుల జాబితా పెరిగిపోతుందంటూ బ్యాంకు వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వానికి నివేదిక పంపాయి. రాష్ట్రవ్యాప్తంగా రూ. 102 కోట్లు చెల్లిస్తే ఎన్‌పీఏ లబ్ధిదారులు ఉండరంటూ నివేదిక పంపాయి. జిల్లాలోనూ దాదాపు రూ. 25 కోట్లు మేర చెల్లించాల్సి ఉంది. దీనిపై కూటమి ప్రభుత్వం ఆరా తీస్తోంది. బ్యాంకుల వారీగా టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన రుణాలు, వాయిదాలు చెల్లిస్తున్న లబ్ధిదారుల వివరాలను సైతం సేకరిస్తోంది. ఆ తర్వాత లబ్ధిదారుల రుణాలపై ఒక నిర్ణయం తీసుకోనుంది. ఇళ్లు అప్పగించని లబ్ధిదారుల వాయిదాలపై ప్రభుత్వం వడ్డీ చెల్లించనుంది. తాజాగా కూటమి ప్రభుత్వం ఆదేశాలతో రుణాలు పొందిన లబ్ధిదారులతో బ్యాంకులు నివేదికలు సిద్ధం చేస్తున్నాయి. బ్యాంకుల వారీగా ప్రభుత్వానికి వివరాలను సమర్పించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం రుణాలపై వడ్డీ చెల్లింపుకోసం నిర్ణయం తీసుకోనుంది. ఇళ్లు పొందని లబ్ధిదారులకు సంబంధించి ప్రభుత్వమే వడ్డీని జమ చేయాలంటూ టిడ్కో అధికారులు నివేదిక పంపారు. బ్యాంకుల వారీగా వివరాల సేకరణలో ప్రభుత్వం నిమగ్నమైంది.

రెండు విడతలుగా నిర్మాణం

జిల్లాలో తొలి దశలో భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మాణాలను చేపట్టింది. గత తెలుగుదేశం హయాంలోనే ఇళ్లు మంజూరయ్యాయి. మూడు పట్టణాల్లోనూ 20,512 ఇళ్లు కేటాయించారు. తణుకులో రెండో దశ నిర్మాణం కూడా అప్పట్లోనే ఖరారు చేశారు. పల్లొంజి సంస్థకు తణుకులో నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. తొలి విడత నిర్మాణాలు గత తెలుగుదేశం హయాంలో జెట్‌వేగంతో సాగాయి. మూడో వంతు ఇళ్ల నిర్మాణం అప్పట్లోనే పూర్తయింది. మిగిలిన ఇళ్లను 75శాతం వరకు పూర్తి చేసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడ్కో ఇళ్లకు గ్రహణం పట్టింది. లబ్ధిదారుల పేరుతో రుణాలు మంజూరు చేశారు. అంతే తప్పా నిర్మాణాలపై దృష్టి పెట్టలేదు. అదే ఇప్పుడు లబ్ధిదారులకు శాపంగా మారింది. రుణాలు మంజూరుచేసిన బ్యాంకులు రికవరీ లేకపోవడంతో ఉన్నతాధికారులనుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఎన్‌పీఏలో చేరిన టిడ్కో లబ్ధిదారుల జాబితాను తగ్గించేలా ప్రభుత్వానికి నివేదిక పంపాయి.

గడువు మీరింది

వాస్తవానికి టిడ్కో ఇళ్లను రెండేళ్లలోగా ఇస్తామంటూ వైసీపీ ప్రభుత్వం చెప్పుకొచ్చింది. అప్పటివరకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేసింది. రెండేళ్ల పూర్తయినా సరే ఇళ్లు అప్పగించలేదు. వాయిదాలు చెల్లించాల్సిన గడువు ముంచుకొచ్చింది. కేవలం రంగులు మార్చడానికే గత ప్రభుత్వం ఆసక్తి చూపింది. తొలి విడతలో మంజూరైన భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లులో తూతూమంత్రంగానే ఇళ్ల నిర్మాణం చేపట్టింది. తణుకులో పూర్తిగా నిలిపివేసింది. లబ్ధిదారుల ప్రయోజనాలను పట్టించుకోలేదు. నిర్వహణ బాధ్యతను గాలికొదిలేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లపై దృష్టి పెట్టారు. మిగిలిన ఇళ్లను పూర్తి చేయాలని సంకల్పించారు. అంతలోగా లబ్ధిదారులపై రుణ భారం లేకుండా బ్యాంకులనుంచి వివరాలను సేకరిస్తున్నారు. నివేదికలు వెళ్లిన వెంటనే ప్రభుత్వం బ్యాంకులకు వడ్డీ చెల్లించనుంది.

జిల్లాలో ఎన్‌పీఏ లబ్ధిదారులు ఇలా

మున్సిపాలిటీ	ఎన్‌పీఏలో చేరినవి
భీమవరం	1094
పాలకొల్లు	1032
తాడేపల్లిగూడెం	150
తణుకు	412

పవర్‌పేట
రైల్వే స్టేషన్‌లో ఏజెంట్లదే పవర్
రిజర్వేషన్ టిక్కెట్లు సామాన్యులకు అందడం గగనమే
7

సమస్యల స్టాండ్
6
బస్టాండ్‌లలో సౌకర్యాల కొరత



ఆంధ్రజ్యోతి పరిశీలన

ఆర్టీసీ ప్రయాణం అంటే సురక్షితం.. సుఖవంతమని భావిస్తూ ఉంటారు. ఎక్కువ శాతం మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఇష్టపడతారు. అయితే చాలా బస్టాండ్లలో సౌకర్యాలు తూతూ మంత్రంగానే కల్పిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌స్టేషన్లలో అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునేందుకు కుర్చీలు, ఫ్యాన్లు వంటివి ఏర్పాటు చేయాలి. వివిధ బస్టాండ్లలో నిర్వహణ లేక అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతోనే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లోని బస్టాండ్లలో పరిస్థితిపై ఆంధ్రజ్యోతి పరిశీలన...

- ఏలూరు /భీమవరం /ఆకివీడు/నరసాపురం/ తాడేపల్లిగూడెం/తణుకు/పాలకొల్లు /ద్వారకాతిరుమల/పెనుగొండ


ఏలూరు బస్‌స్టేషన్

సమస్యల స్టాండ్



సమస్యల సుడిలో తాడేపల్లిగూడెం బస్టాండ్

తాడేపల్లిగూడెం రూరల్ : నిత్యం రద్దీగా ఉండే తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపోను సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రయాణికులు తాగేందుకు తాగునీరు, సరైన మరుగు దొడ్లు లేవు. దీనికి తోడు పరిసరాలన్నీ ఖాళీ వాటర్ బాటిల్స్ , చెత్తచెదారాలతో పేరుకుపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వీటన్నింటికంటే ముఖ్యంగా వేసవి వేడికి ప్రయాణికులు వెయిట్ చేసేందుకు వెయిటింగ్ హాల్‌లో ఫ్యాన్‌లు పనిచేయక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.


డిపో ఆవరణలో ప్లాస్టిక్ బాటిల్స్


ఆవరణలో పేరుకున్న చెత్త

ఫ్యాన్‌లు బాగు చేయించాలి



మా ప్రాంతం వెళ్లే బస్సుల కోసం గంటకుపైగానే ఎదురు చూడాలి. వెయిటింగ్ ఏరియాలో ఫ్యాన్‌లు లేక ఇబ్బంది పడుతున్నాం. దీనికి తోడు చెత్త చెదారాలతో ఆవరణ దుర్గంధం వెదజల్లుతోంది. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఫ్యాన్లు బాగు చేయించాల్సి ఉంది.

మనోజ్, ప్రయాణికుడు, జంగారెడ్డిగూడెం

అక్కడ కడగడంతో ఆహార వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. బస్టాండ్ ఆవరణలో ఉన్న మూత్ర శాల తీవ్ర దుర్వాసన వస్తుంది. అక్కడ నీటి సౌకర్యం లేదు. వేసవి కాలం వస్తున్న ప్పటికి కనీసం ఫ్యాన్లు కూడా వేయడం లేదు. ఉన్న ఫ్యాన్లు అలంకార ప్రాయంగా ఉన్నాయి. క్యాంటీన్‌లో వ్యర్థాలు డ్రెయిన్లలో వేయడంతో డ్రెయిన్ పారుదల లేక పోవడంతో దుర్వాసన వస్తున్నది.


నీటి సౌకర్యం లేని మూత్రశాల

మూత్రశాలలో నీటి సౌకర్యం లేదు

మూత్రశాల్లో నీటి సౌకర్యం లేదు. దీంతో అక్కడ మూత్రం పోయాలంటే భయం వేస్తుంది. అందు లోకి వెళ్లాలంటే ముక్కు మూసుకోవాలి. వేరే సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అక్కడ నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఫ్యాన్‌లు బాగుచేయించి, మంచినీరు ఏర్పాటు చేయాలి.

- జనార్దన్, ప్రయాణికుడు, తాడేపల్లిగూడెం

బస్టాండ్‌లలో సౌకర్యాల కొరత

ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ప్రధానంగా టాయిలెట్ల నిర్వహణ అధ్వానం

అపరిశుభ్ర పరిస్థితులు..తాగునీటికి ఇక్కట్లు

ఇబ్బందులు పడుతున్నారని ఆ సమయానికి ఫ్యాన్‌లు కూడా పంచాయతీ వారి అనుమతి లేకుండా వేయడం కుదరదని వాపోతున్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



పేరుకే కొత్త బస్టాండ్.. సౌకర్యాలు శూన్యం

ఏలూరు క్రైం : జిల్లా కేంద్రమైన ఏలూరు కొత్త బస్టాండ్‌లో పరిస్థితులు పరిశీలిస్తే అందరూ ముక్కు మీద వేలేసుకోవాల్సిందే. అసలు ఇక్కడ ఆర్టీసీ అధికారులు ఉన్నారా ? లేరా అనే ప్రశ్నలు తలెత్తక మానవు.బాత్‌రూమ్‌ల పరిస్థితి దారుణంగా ఉంది. మూత్ర విసర్జన వెళ్లారంటే కనీసం నీళ్ళు పోయడానికి కూడా నీరు అందుబాటులో లేవు. యూజర్ చార్జీలు మాత్రం వసూలు చేస్తున్నారు.


మరుగుదొడ్ల దుస్థితి



బస్టాండ్‌లో ఉన్న పార్కింగ్‌లో ధరల పట్టికలు లేనేలేవు. మోటారు సైకిల్‌కు రూ.పది , కారుకు 50, ఆటోకు 15 వసూలు చేయాల్సి ఉండగా ఇక్కడ మాత్రం రోజుకు మోటారు సైకిల్‌కు రూ.40, కారుకు 200, ఆటోకు 150 అడ్డంగా వసూలు చేసుకుంటున్నారు. వాహనాలు ఎండలోనే ఉంటాయి. బస్టాండ్లలో ఉన్న షాపుల్లో ఎమ్మార్పీ కంటే ఐదు నుంచి నుంచి 10 రూపాయల అదనంగా వసూలు చేస్తున్నారు. ఎవరైనా అడిగితే గొడవలకు దిగుతున్నారు. ఆర్టీసీ అధికారులు అయితే షాపుల వల్ల ఆదాయం వస్తుందని ఆలోచనతో ఉన్నారే తప్ప నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలన చేసిన దాఖలాలు లేవు.


వాష్‌రూంకి వెళ్లే దారి ఇలా.. వాహనాలకు బరకాలతో రక్షణ..

సౌకర్యాలు లేవు. ఇప్పటి వరకూ సరైన కుర్చీలు లేవు.. మంచినీటి సౌకర్యం కరువైంది. కుళాయిలున్నా మంచినీరు వాసన వస్తుందని ఎవరూ తాగడం లేదు. చిన్నట్యాంక్ ఉన్నప్పటికీ దానిని శుభ్రపరిచి ఏళ్ల దాటినట్లు దానిపైనే ఉంది. బయట ఉన్న కుళాయిలకు ట్యాప్‌లు కూడా లేవు. ఈ బస్టాండ్‌కు మంచినీటి సౌకర్యానికి పంచాయితీ కనెక్షన్ ఉంది. అయితే తాగేందుకు, మరుగుదొడ్లకు, ఇతర వాడకానికి ఆ నీరు సరిపోవడం లేదని నూతనంగా బోరు వేశారు. ట్యాంక్‌ల శుభ్రత లేకపోవడంతో ఎవరూ ఇక్కడ మంచినీరు తాగడంలేదని చెబు తున్నారు. బస్టాండ్ ఆవరణలో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది.



పాలకొల్లులో సౌకర్యాల లేమి

పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు బస్టాండ్‌లో సుమారు 80 మంది ప్రయాణికులు వేచి ఉండేందుకు సీట్లు ఉన్నాయి, తాగునీటి సౌకర్యం ఉన్నప్పటికీ ప్రయాణికులు అధికంగా వాటర్ బాటిల్స్ వినియోగిస్తున్నారు. ఇక టాయ్‌లెట్ల విషయంలో ప్రతీ రోజూ క్లీనింగ్ చేస్తున్నారు. బస్టాండ్ ఏరియా పరిశుభ్రంగా లేకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు విచ్చల విడిగా తిరుగుతున్నాయి. వాహనాల పార్కింగ్‌కు మాత్రం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సైకిల్ స్టాండ్‌లో పార్కు చేసిన బైక్‌లు, సైకిళ్ళకు టోకెన్లు ఇస్తారు. కానీ దాని మీద ధర ఉండదు. ఒక్కొక్కరికి ఒక్కో విధంగా వసూలు చేస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు

పార్కింగ్‌కు అదనపు స్థలం ఏర్పాటు చేయాలి

నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తూంటారు. ఇటీవల లగేజ్ బుకింగ్ కూడా పెరిగింది. బస్టాండ్ ఆవరణలో వేసవిని దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి. వాహనాల పార్కింగ్‌కు కొంత స్థలం ఏర్పాటు చేయాలి. జేబు దొంగతనాలు జరుగుతున్నాయి.

-గుడిశా ప్రసాద్, ప్రయాణికుడు, పాలకొల్లు



మూతపడిన స్వచ్ఛభారత్ టాయిలెట్స్

నరసాపురం : ఆధునిక హంగులతో నిర్మించిన బస్టాండ్‌లో ప్రయాణికులు టాయిలెట్స్‌కి వెళ్లాలంటే పది రూపాయిలు జేబులో పెట్టుకోవాల్సిన పరిస్థితి. మార్కెట్ సమీపంలోనే బస్టాండ్ ఉంది. దీంతో మరో చోటికి వెళ్లే అవకాశం లేకపోవడంతో ప్రయాణికులు అత్యవసర సమయాల్లో అడిగినంత చెల్లించి టాయిలెట్స్‌కి వెళ్తున్నారు. ప్రాంగణం లోనే స్వచ్ఛభారత్‌కి సంబంధించిన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అయితే వీటి నిర్వహణ లేకపోవడంతో మూసివేశారు. దీంతో బస్టాండ్‌లో పాటదారుడు నిర్వహించే టాయిలెట్స్‌కే వెళ్లాల్సిన పరిస్థితి. రోజుకి 80 బస్సులకు పైగా ఇక్కడ నుంచి రాకపోకలు సాగిస్తుండగా 1500 మంది రాకపోకలు సాగిస్తున్నారు.



కట్టారు.. నిరుపయోగంగా మార్చారు

భీమవరం టౌన్ : ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లో ఇన్ గేటుకు సమీపంలో, అవుట్ గేటు సమీపంలో నిర్మించిన మరుగు దొడ్లు నిరుపయోగంగా మారాయి.మురుగు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడం, నిర్వహణ లేకపోవడంతో దారుణంగా ఉన్నాయి. అవుట్ గేటు వద్ద ఉన్న మరుగుదొడ్డి వద్ద పిచ్చి మొక్కలు పెరిగాయి.వర్షం వస్తే వెళ్లే పరిస్థితి ఉండదు. కుర్చీలకు మరమ్మతులు చేసి రంగులువేసి ఉంచారు. ఫ్యాన్‌లను ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం మెరుగు పర్చాల్సి ఉంది.

పెనుగొండలో టాయిలెట్స్ శిథిలం

పెనుగొండ : పెనుగొండలో టాయిలెట్స్ శిథిలమయ్యాయి. టాయిలెట్స్‌కు అడ్డంగా వాహనాలు నిలపడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టాయిలెట్స్‌కు వెళ్లే దారి కూడా సరిగాలేదని విమర్శిస్తున్నారు. దోమలతో

ఆదాయం వస్తున్నా..సౌకర్యాలు అంతంతే

ద్వారకాతిరుమల : ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో నిత్యం రద్దీగా ఉండే ద్వారకాతిరుమల బస్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉన్నాయి. ఇక్కడి బస్టాండ్‌ను నిత్యం వేలాది మంది ప్రయాణికులు సంచరిస్తున్నా తగిన





తణుకులో అపరిశుభ్ర తాగునీరే దిక్కు

తణుకు : తణుకు బస్టాండ్‌లో అపరిశుభ్ర నీరే దిక్కు. స్లాబ్ పైన ఉన్న వాటర్ ట్యాంకు నుంచి వచ్చే నీరు మాత్రమే తాగునీరు. కుళాయిలు కూడా నాచు పట్టి ఉన్నాయి.భోజనాలు చేసిన తర్వాత



ఆర్టీసీ బస్టాండా.. పార్కింగ్ స్టాండా ?

ఆకివీడు : ఆకివీడులో ఆర్టీసీ కొత్త బస్టాండ్‌కు కంట్రోలర్ లేకపోవడంతో ఇష్టానుసారంగా నడుస్తుంది. కార్లు పార్కింగ్ చేయడం, యువకులు క్రికెట్ ఆడుతుండడంతో బస్సులు నడపడానికి డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ పాయింట్‌లోకి రాకుండా దూరంగా ఆపి వేగంగా వెళ్ళిపోతుండడంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు.తాగడానికి మంచినీరు సౌకర్యం లేదు. రాత్రిళ్లు దీపాలు వెలగపోవడంతో మందుబాబులకు నిలయంగా మారింది. బస్టాండ్ వెనుక డ్రైనేజీ ఆక్రమణలకు గురై పూడుకుపోయి పారుదల క్షీణించింది. దుర్వాసనకు బస్టాండ్‌లో ప్రయాణికులు కూర్చోలేకపోతున్నామంటున్నారు.



కావాల్సిన చోట బస్సులు నడపరు..

కావాల్సిన చోట బస్సులు నడపరు.. అక్కర్లేని చోట్ల నడుపుతున్నారు. ఆకివీడు ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో కంట్రోలర్ లేకపోవడంతో ఇష్టానుసారంగా నడుస్తుంది. బస్టాండ్ ప్రాంగణంలో వాహనాలు పెట్టడం, యువకులు ఆటలాడడంతో ఆర్టీసీ డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు మందుబాబులకు అడ్డాగా మారింది.

పెంకి అప్పారావు, సీఐటీయూ మండలాధ్యక్షుడు, ఆకివీడు



బస్సులు పాయింట్‌లోకి వెళ్లడం లేదు

ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు బస్టాండ్ పాయింట్‌లోకి వెళ్ళకుండా వెళ్ళిపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో నుంచి బస్సు దగ్గరకు వచ్చేసరికి బస్సు వెళ్ళిపోతుంది. బస్టాండ్ కూర్చోలేకపోతున్నాం. దుర్వాసన వస్తున్నది. బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలి.

బేతా శ్రీను, ప్రయాణికుడు, ఆకివీడు




ఇసుక తిన్నెల్లో చలువ పందిళ్ళు


ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు

శరవేగంగా పట్టిసీమలో శివరాత్రి ఏర్పాట్లు

పోలవరం,ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ఇసుక తిన్నెల్లో చలువ పందిళ్ళు, ఇసుక తిన్నెల్లో వీఐపీ కాలిబాట, ఆలయ ఆవరణ, ఆలయం చుట్టూ, లోపల భక్తుల రాకపోకల కోసం క్యూలైన్లు బారికేడ్లు, క్యూలైన్లలో ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఇసుక తిన్నెల్లో బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. నదిపై రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేస్తున్న నడక మార్గం వద్ద ఇసుక డ్రెజ్జింగ్ పనులు వేగవంతంగా చేశారు. సుమారు 150 మీటర్ల మేర ఇసుక డ్రెజ్జింగ్ పనులు పూర్తి చేసి కర్రలు తడికలతో నడక మార్గం ఏర్పాటు చేశారు. ఫెర్రీ రేవుల్లో టికెట్ కౌంటర్లు, వివిధ ప్రభుత్వ శాఖల సమాచార సేవాకౌంటర్లు, ఇసుక తిన్నెల్లో వైద్య శిబిరాల కౌంటర్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి చేశారు. ఇసుక తిన్నెల్లో భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్ళ నిర్మాణం పూర్తి చేశారు. నది దాటిన తర్వాత ఇసుక తిన్నెలకు చేరుకోవడానికి అడ్డుగా ఉన్న మరో నీటి పాయపై ఇసుక డ్రెజ్జింగ్ చేసి తడికలు, కర్రలతో కాలిబాట ఏర్పాటు చేశారు. పట్టిసీమ ఏటిగట్టు పొడవున్నా కన్నాపురం అడ్డరోడ్డు వరకూ ఏటిగట్టుపై విద్యుత్ దీపాలంకరణ, విద్యుద్దీపాల ఏర్పాటు ఇప్పటికే పూర్తి చేశారు.నదిపై కాలినడక మార్గం నుండి ఆలయ ప్రాంగణం వరకూ భక్తులు సౌకర్యవంతంగా నడిచేందుకు గోనె సంచులతో కాలిబాట ఏర్పాటు చేయవలసి ఉండగా గోనె సంచుల కొరత వలన సేకరణ జాప్యం వలన ఇంకా ప్రారంభించలేదు. ఆలయ ప్రాంగణం నుండి ఇసుకతిన్నెల వరకూ మంచినీటి ట్యాపుల ఏర్పాటు, చేతిపంపుల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి.



భక్తులకు పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు

ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామని డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను జంగారెడ్డిగూడెం విద్యుత్ శాఖ డీఈ పీర్ మహ్మద్, సీఐ బాలసురేష్‌బాబు, ఎస్‌ఐ పవన్ కుమార్‌లతో కలిసి డీఎస్పీ పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో బారికేడింగ్, విద్యుత్ దీపాలంకరణ, మంచినీటి సౌకర్యాలు, నదీ తీరంలో మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళు , కాలి నడక మార్గం ఏర్పాట్లు , నదిపై డ్రెజ్జింగ్ పనులు, ఇసుక తిన్నెల్లో వాచ్ టవర్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఫెర్రీ ప్రాంతం నుంచి ఆలయ ప్రాంగణం వరకూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రణాళికా బద్ధంగా రక్షణ చర్యలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులు పోలీసులకు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు. విద్యుత్ శాఖ డీఈ మాట్లాడుతూ విద్యుత్ టవర్ నుంచి వచ్చిన 11 కెవి వైర్లకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ సరఫరాకి అంతరాయం లేకుండా ప్రమాదరహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు, సిబ్బంది వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

కలవపూడిలో వైభవంగా శివాలయ ప్రతిష్ఠ

కాళ్ళ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) ఓం నమః శివాయ హర..హర..మహాదేవా!! అంటూ కలవపూడి గ్రామం శుక్రవారం శివనామస్మరణతో మారుమోగింది. కాళ్ళ మండలం కలవపూడి గ్రామంలో దశాబ్దాల చరిత్ర కలిగిన ఉమాభీమేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు పూనుకున్నారు. రెండు వారాలుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహిస్తున్నారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాలు, ధ్వజస్తంభం, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నూతన విగ్రహాలకు వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి,ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉండి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, జనసేన ఉండి ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు, తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు.


శివుని విగ్రహాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శివరామరాజు


ధ్వజస్తంభం ప్రతిష్ఠ

సుందరగిరిపై నేత్రపర్వంగా లక్షమోదక హోమం

26న సుదర్శన నృశింహమహాయజ్ఞం

ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): సుందరగిరిపై స్వయంవ్యక్తునిగా కొలువుదీరిన లక్ష్మీనారసింహుని ఆలయంలో అతిరుద్ర ప్రయోగ సహిత సుదర్శన నృశింహ మహాయజ్ఞం నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.ప్రతీ ఏటా మహాశివరాత్రి పర్వ దినాన ఈ యజ్ఞనిర్వహణ జరుగుతుంది. శుక్ర వారం ఉదయం ఆలయ యాగశాలలో ప్రధాన యజ్ఞా ప్రారంభానికి సూచికగా మహా గణపతి లక్షమోదక హోమాన్ని వేదపండితులు, రుత్వికులు వేదమంత్రోచ్ఛరణల నడుమ నేత్ర పర్వంగా జరిపారు. హైదరాబాద్‌కు చెందిన కొచ్చర్లకోట నరసింహగురూజీ ఆధ్వర్యంలో కుటుంబరావు పర్యవేక్షణలో ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23న అంకురార్పణ, ధ్వజారోహణ, కలశస్థాపన, 24న మూల వరులకు అభిషేకం, నవనృశింహ హోమం, 25న మహాగణపతి హోమం, 26న సూర్య నమస్కారాలు, మహాలింగార్చన, అతి రుద్రప్రయోగ సహిత సుదర్శన నృశింహ మహాయజ్ఞం, 27న మహాశాంతి కల్యాణం జరగుతుందని నరసింహగురూజీ తెలిపారు. ఆలయ యాగశాల, పరిసరాలను సుందరీ కరించారు. అనంతరం సాయంత్రం వరకూ నిర్విరామంగా లక్షమోదక హోమాన్ని జరిపారు.


మూలవిరాట్‌కు పూజలు చేస్తున్న పండితులు



పదిలో 530 మార్కులు వస్తే రూ.25 వేలు

పెదపాలపర్రు హైస్కూల్ విద్యార్థులకు తెలుగు టీచర్ ప్రోత్సాహం

ముదినేపల్లి, ఫిబ్ర వరి 21 (ఆంధ్ర జ్యోతి): ముదినేపల్లి మండలం పెద పాల పర్రు గ్రామంలోని ఈదర శోభనాద్రి చౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఆ హైస్కూలు తెలుగు పండిట్ బి.శిరీష కుమారి భారీ నజరానా ప్రకటించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 600 మార్కు లకు 530 మార్కులు సాధించిన ప్రతీ విద్యార్థికి రూ.25 వేలు నగదు అవార్డు ప్రకటించారు. అంతర్జాతీయ మాతృ బాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన సభలో ఆమె బహుమతులను ప్రకటించారు. టీచర్ శిరీషను రిటైర్డ్ డీవైఈవో వెంకటేశ్వర రావు, హెచ్‌ఎం పాండురంగారావు, టీచర్లు అభినందించారు.



హెచ్‌ఎంలు లేకపోతే ఎలా?

'పది' ఫార్మేటివ్ పరీక్షల ఫలితాలపై సమీక్ష వాయిదా

ఏలూరు అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ఫార్మేటివ్ (ఎఫ్-3) పరీక్షల ఫలితాలపై పాఠశాలల వారీగా హైస్కూల్ హెచ్‌ఎంలతో సమీక్షించేందుకు శుక్రవారం జరగాల్సిన సమావేశం అర్థంతరంగా వాయిదా పడింది. ఈ సమావేశం ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరగాల్సి ఉంది. మండలాల వారీగా హైస్కూల్ హెచ్‌ఎంలు ఎంఈవో కార్యాలయాలకు ఉదయం 11 గంటలకల్లా చేరుకుని జూమ్ విధానంలో జరిగే సమీక్షకు అందుబాటులో ఉండాలని తొలుత సమాచారం పంపించారు. ఆ తర్వాత ఈ సమావేశాన్ని మధ్యాహ్నం 3 గంటలకు, మళ్లీ 4 గంటలకు ప్రారంభమవుతుందని సమాచారం ఇచ్చారు. కాగా ఉదయం 11 గంటల నుంచే ఎంఈవో కార్యాలయాలకు చేరుకున్న హెచ్‌ఎంలు మధ్యాహ్నం 3 గంటలు దాటుతున్నా సమావేశం ప్రారంభం కాకపోవడం, అసలు జరుగుతుందా, లేదా అనే సందిగ్ధతకు గురై తమతమ స్కూళ్ళకు వెళ్లిపోయారు. ఎట్టకేలకు సాయంత్రం సమావేశం ప్రారంభం కాగా, తొలుత ఎంఈవోలతో సంభాషించడానికి కలెక్టర్ ప్రయత్నించగా, కొందరు ఎంఈవోలు సెలవులో ఉండటం, మరికొందరు సరిగా రెస్పాండ్ కాకపోవడంతో పాటు, మండల స్థాయిలో హెచ్‌ఎంలు అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ వెట్రిసెల్వి ఒకింత అసహనానికి గురైనట్టు తెలిసింది. ఈ క్రమంలోనే డీఈవో వెంకటలక్ష్మమ్మను హెచ్‌ఎంలు సమావేశానికి అందుబాటులో లేకపోవడాన్ని ప్రశ్నించినట్టు సమాచారం. మరో 3 రోజుల్లో టెన్త్ ప్రీఫైనల్ పరీక్షల ఫలితాలపై సమీక్షిస్తానని, పూర్తి సమాచారంతో అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించినట్టు తెలిసింది.



కళాశాలల యాజమాన్య ప్రతినిధులతో మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

కళాశాలల్లో ఫేర్‌వెల్ పార్టీలు నిషేధించండి

నన్నయ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి21 (ఆంధ్రజ్యోతి) : కళాశాలల్లో ఫంక్షన్లు, ఫేర్‌వెల్ పార్టీలు, డీజెలు వంటి నృత్య ప్రదర్శనలు నిషేధించాలని ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఆదేశించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్ శుక్రవారం నన్నయ వర్శిటీ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా సాంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలు నన్నయ వర్శిటీలో ఉన్నాయన్నారు. 390 అనుబంధ కళాశాలల్లో లక్షకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. అన్ని కళాశాలల్లో పరీక్షలు సక్రమంగా జరిగేందుకు పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరా మోనటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. దానిని విశ్వవిద్యాలయం నుంచి అధికారులు పరిశీలిస్తారని చెప్పారు. దీని ద్వారా ఆయా కళాశాలల్లో పరీక్ష నిర్వహణ, పర్యవేక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. వీటిని ఏర్పాటు చేయవలసిన బాధ్యత ఆయా కళాశాలలపై ఉందని చెప్పారు. పూర్తిస్థాయిలో అన్ని కళాశాలల్లో తరగతులు నిర్వహించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్యజి.సుధాకర్, సీడీసీ డీన్ కె.శ్రీరమేష్, పరీక్షల డీన్ డి.కళ్యాణి పాల్గొన్నారు



ఎన్నికల పరిశీలకులు సీహెచ్ శ్రీధర్‌తో సమావేశమైన కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుడి ఆరా

ఏలూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తూర్పు- పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా సీహెచ్ శ్రీధర్ నియమితులయ్యారు. గతంలో నియమితులైన కె సునీత స్థానంలో ఈయన శుక్రవారం ఏలూరు జిల్లాకు రాగా, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.వెట్రిసెల్వి సీహెచ్ శ్రీధర్‌కు పూలమొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన ఎన్నికల నిర్వహణపై ఆరా తీశారు. పోలింగ్ ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల మొదట విడత శిక్షణ పూర్తి చేశామని, రెండో విడత కింద ఈ నెల 22న ఉదయం 10 గంటలకు గోదావరి సమావేశమందిరంలో పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెట్రిసెల్వి వివరించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ కూడా చేపట్టామని, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లను తెలిపారు. 456 పోలింగ్ కేంద్రాలకు 1199 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలకు 217 బ్యాలెట్ బాక్సులను సిద్ధంగా ఉంచామన్నారు. జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి, డీఆర్వో వి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

పంపిణీ కేంద్రాలు ఇవే...

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ కమ్ ఇంటర్‌మీడియేటరీ, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కె వెట్రిసెల్వి ఒక ప్రకటనలో వెల్లడించారు.

- కాకినాడ జిల్లాకు కాకినాడలోని ఎంసీ లారిన్ హైస్కూల్, పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం.
- అల్లూరి జిల్లాకు రంపచోడవరం సబ్ కలెక్టరేట్, చింతూరు సబ్ కలెక్టరేట్
- అంబేద్కర్ కోనసీమకు అమలాపురానికి అగ్రహారంలోని వీఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల, కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల.
- పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయాలు
- తూర్పుగోదావరి జిల్లాకు రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల.
- ఏలూరు జిల్లాకు ఏలూరు కలెక్టరేట్‌లోని గిరిజన భవన్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయాల్లోను ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా ఎన్నికల పోలింగ్ సామగ్రిని ఎన్నికల సిబ్బందికి అందజేస్తామన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్‌లను ఆయా జిల్లాల్లోని రిసెప్షన్ కౌంటర్లకు చేర్చి అక్కడ నుంచి ఇంటరీమీడియేటరీ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఏలూరు జిల్లా వట్లూరులోని సర్ సీఆర్‌ఆర్‌రెడ్డి కళాశాలలోని కౌంటింగ్ కేంద్రానికి తరలిస్తామని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

పౌల్ట్రీ నిర్వహణ ఇలాగేనా ?

బాదంపూడిలో బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫారాన్ని పరిశీలించి.. యజమానిపై మండిపడిన కేంద్ర బృందం



బాదంపూడి పౌల్ట్రీని శుభ్రపరుస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

ఉంగుటూరు, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు మండలం బాదంపూడిలోని బర్డ్ ఫ్లూ సోకిన వెంకట మణికంఠ కోళ్ల ఫారం నిర్వహణపై కేంద్ర బృందం మండిపడింది. పౌల్ట్రీని ఇలాగేనా నిర్వహించేది అని ప్రశ్నించారు. శుక్రవారం ఈ ఫారాన్ని పరిశీలించిన అధికారులు.. పౌల్ట్రీలో శుభ్రం చేస్తున్న వ్యక్తికి రక్షణకు సంబంధించిన మాస్క్, దుస్తులు లేకపోవడంపై యజమానిని నిలదీశారు. పౌల్ట్రీలోకి వచ్చే వారు చేతులను శుభ్రం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన సదుపాయాలు సరిగా లేకపోవడంపై మండిపడ్డారు. కనీసం శానిటైజర్, సబ్బులు కూడా పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్డ్‌ఫ్లూ కారణంగా మృతి చెందిన కోళ్లను ఎలా పాతిపెట్టారని అడిగారు. మేత, గుడ్ల ఎగుమతి, నిల్వల స్టాకులపై ఆరా తీశారు. పౌల్ట్రీలో పనిచేసే వారి వివరాలు అడిగారు. వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తాయా అని ప్రశ్నించారు. పౌల్ట్రీలో మేత యంత్రం శుభ్రపరుస్తున్న తీరును, పౌల్ట్రీని, కోడి వ్యర్థాలను శుభ్రపరుస్తున్న కార్మికులతో మాట్లాడారు. బృందంలో కేంద్ర పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఆర్‌జీ బామ్‌బాల్, బెంగళూరులోని దక్షిణ భారత ప్రాంతీయ డిసీజ్ లేబొరేటరీ జేడీ రవీంద్ర హెగ్డే, ఐకార్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వెటర్నరీ సీనియర్ సైంటిస్టు ముదాసార్, భోపాల్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ డిసీజ్ శాస్త్రవేత్త డాక్టర్ మనోజ్‌కుమార్, గన్నవరం ఎన్టీఆర్ పశువైద్య శాఖ ప్రొఫెసర్ డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం, పశు సంవర్ధక శాఖ జేడీ టి.గోవిందరాజులు పాల్గొన్నారు.

మహిళల ఆందోళన

కోళ్ల ఫారం కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నామని సమీపంలోని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బృందం పౌల్ట్రీ సమీపంలోని హైస్కూల్ ప్రాంతాన్ని పరిశీలించింది. వీరు వచ్చిన విషయాన్ని తెలుసుకుని మహిళలు అక్కడకు వచ్చారు. పౌల్ట్రీ వల్ల దుర్వాసనతోపాటు దోమలు అధికం అవుతున్నాయని, అనేకమంది జ్వరాల బారిన పడుతున్నారని వాపోయారు. ఇక్కడే హైస్కూలు ఉండడంతో కోళ్ల ఫారం నుంచి వచ్చే వ్యర్థాల వల్ల చెడు వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

పవర్‌పేట రైల్వే స్టేషన్‌లో ఏజెంట్లదే పవర్

» రిజర్వేషన్ టిక్కెట్లు సామాన్యులకు అందడం గగనమే » రైల్వే సిబ్బందిని ప్రసన్నం చేసుకుంటున్న ఏజెంట్లు? » సీసీ కెమేరాలు లేకపోవడంతో ఇష్టారాజ్యం » విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సుదూర ప్రయాణాలకు తక్కువ ఖర్చుతో సుఖవంతమైన ప్రయాణం చేయాలంటే రైలులోనే ప్రయాణిస్తారు. ముందుగా ప్రణాళిక ఉంటే ఏ రోజు ఊరు ప్రయాణం వెళ్ళేది ఖచ్చితంగా నిర్ణయించుకుని ముందుగానే టిక్కెట్లను రిజర్వేషన్ చేసుకుంటూ ఉంటారు. ఈ రిజర్వేషన్ గతంలో నాలుగు నెలలు ఉండగా ప్రస్తుతం దీనిని రెండు నెలలకు కుదించారు. ఒక వేళ వెయిటింగ్ లిస్టులో వచ్చినా అప్పటికి మనకు టిక్కెట్ వస్తుందని భావిస్తూ ఉంటారు. తప్పనిసరి పరిస్థితిలో టిక్కెట్ రాకపోయినా తత్కాల్ టిక్కెట్ అయి నా తీసుకోవడానికి సిద్ధమవుతారు. అత్యవసరంగా, అకస్మాత్తుగా ప్రయాణాన్ని కొనసాగించాలంటే వారు కూడా తత్కాల్ టిక్కెట్ కొనుగోలు చేసుకోవడానికి సిద్ధపడతారు. అయితే ప్రయాణం కొనసాగించుకోవడానికి ఏలూరు పవర్‌పేట స్టేషన్‌కు టిక్కెట్ల కోసం వెళ్ళారంటే ఇక నరకం చూడాల్సిందే. రిజర్వేషన్ టిక్కెట్ పొందాలంటే అక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి. పొరపాటున ఎవరైనా లైన్‌లో ఉండి అడిగినప్పటికి అక్కడ సిబ్బంది కసురుకోవడం చేస్తూనే ఉన్నారు. ముఖ్యంగా తత్కాల్ టిక్కెట్లు రిజర్వేషన్ పొందేవారు తాము ఎక్కవలసిన రైలు బయలు దేరిన ప్రాంతానికి ఒక్క రోజు ముందుగానే తత్కాల్ టిక్కెట్లు జారీ చేస్తుంటారు. ఏసీ టిక్కెట్లు అయితే ఉదయం 10 గంటల నుంచి ఇస్తారు. సెకండ్ క్లాస్ స్లీపరు 11 గంటల నుంచి ఇస్తారు. ఆ సమయంలో ఆ టిక్కెట్ల సైట్లు ఓపెన్ అవుతాయి. ఇవి రైల్వేకు సంబంధించిన ఆన్‌లైన్ సైట్‌లో కూడా టిక్కెట్లు పొందవచ్చు. కానీ ఏలూరు పవర్‌పేట రైల్వే స్టేషన్ మాత్రం ఏలూరు నగరంలో ఉన్న కొంత మంది ఏజెంట్లు కోసమే అక్కడ రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేశారనే విమర్శలు వస్తున్నాయి. సీసీ కెమెరాలు లేకపోవడంతో ఏజెంట్లు ప్రతి రోజు వచ్చి తత్కాల్ టిక్కెట్‌లను పొందిన తరువాతే మిగిలిన వారికి టిక్కెట్లు తీసుకోవడానికి అవకాశం ఇస్తున్నారు.



పవర్‌పేట రైల్వే స్టేషన్ వద్ద రిజర్వేషన్ కోసం వేచి ఉన్న ప్రయాణికులు

ఇక్కడ కొంత మంది రైల్వే శాఖ ఉద్యోగులు ఏజెంట్లతో చేతులు కలిపి సామాన్య ప్రజలకు టిక్కెట్లు అందకుండా చేస్తున్నారని బహిరంగంగానే తెలుస్తుంది. ఆంధ్ర జ్యోతి కొద్ది రోజుల నుంచి పవర్‌పేట, పెద్ద రైల్వే స్టేషన్‌ను పరిశీలించగా పెద్ద రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఉండడంతో అక్కడకు తక్కువగా ఏజెంట్లు వస్తున్నారు. పవర్ పేట రైల్వే స్టేషన్ మాత్రం ఉదయం 10 గంటలకు ఏసీ తత్కాల్ టిక్కెట్లు జారీ చేసే సమయం, 11 గంటలకు స్లీపర్ క్లాస్ తత్కాల్ టిక్కెట్లు జారీ చేసే సమయాల్లో ఏజెంట్లు హవా అంతా ఇంతా కాదు. ఎవరైనా తమ ప్రయాణం కోసం తత్కాల్ టిక్కెట్ కోసం వెళ్ళారంటే వారికి నిరాశ ఎదురవ్వక తప్పదు. ఈతతంగం అంతా రైల్వే అధికారులు చూసినా తమకు ఏమి తెలియనట్లుగా వ్యవహరించడం వెనుక గోప్యం ఏమిటో అంతుపట్టనిదిగా ఉంది. నిత్యం ఏజెంట్లు ఆ రైల్వే స్టేషన్ కౌంటర్లకు వస్తూ, టిక్కెట్లు కొనుగోలు చేస్తూ ఉన్నప్పటికీ కూడా ఒక్క రోజు కూడా వారిని ప్రశ్నించిన అధికారే లేడు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ ఫామ్స్ రాసి అక్కడ సీరియల్‌గా పెట్టే విధానం లేనప్పటికీ ఏజెంట్లు మాత్రం తమ సొంత నిర్ణయాలతో ఫామ్స్‌ను పూర్తి చేసి వారే సీరియల్ నెంబర్ వేసుకుని రిజర్వేషన్ కౌంటర్ వద్ద ముందు రోజు పెట్టేయడం చేస్తు న్నా ఇవేమి కనపడ నట్లుగా వ్యవహరిస్తున్నారంటే వారిని ఏజెంట్లు ప్రసన్నం చేసుకున్నారో ఉన్నతాధికారులే తేల్చాల్సి ఉంది. ఇలాంటి ఏజెంట్లను నివారించడానికి జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు ఉన్నా ఒక్కసారి కూడా ఈ స్టేషన్లకు సంబంధిత పోలీసులు వచ్చిన దాఖలాలే లేవు. దీంతో ఏజంట్ల వ్యాపారం వర్ధిల్లుతుంది. ఇప్పటికైనా రైల్వేలోని నిఘా విభాగాలు దృష్టి పెట్టి ఏజెంట్లను నియంత్రించి సామాన్య ప్రయాణికులకు తత్కాల్ టిక్కెట్లు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



సీరియల్ నెంబర్ వేసి పెట్టిన రిజర్వేషన్ ఫామ్స్

ముందే నంబర్లు వేస్తున్నారు..

రైల్వే నిబంధన ప్రకారం టికెట్ రిజర్వేషన్ చేయించుకునే వారు ఫామ్ పూర్తి చేసి ఆసమయంలో వరుసలో నిలబడి ఉండాలి. ఒక వ్యక్తికి ఒక ఫామ్ (ఆరుగురు ప్రయాణించే) రిజర్వేషన్ చేసుకునే వీలు ఉంది. ఇక్కడ మాత్రం ఏజెంట్లు ఒక రోజు ముందుగానే తమ ఫామ్స్‌ను ఏవో పేర్లతో పూర్తి చేసి రిజర్వేషన్ కౌంటర్ వద్ద ఒకటి రెండు మూడు అంటూ నెంబర్లు వేసి పెట్టేస్తుంటారు. ఆ తరువాత రిజర్వేషన్ సమయానికి తాము పూర్తి చేసుకు వచ్చిన ఫామ్స్‌ను ఆ సీరియల్ తమదే నంటూ వరుస పెట్టి ఇచ్చేస్తుంటారు. ఎవరైనా తత్కాల్ టిక్కెట్ కోసం రిజర్వేషన్‌కు వెళ్ళారంటే బిత్తరపోయి చూడాల్సిందే. రిజర్వేషన్ టిక్కెట్లు ఇచ్చే వారితో సరదా సంభాషణలు చేసుకోవడం, రాజకీయాలు మాట్లాడుకోవడం అక్కడ చూసే వారికి ఆశ్చర్యం కలగ మానదు. ఎవరైనా తాము ఎప్పుడో లైన్లో ఉన్నామని అడిగితే ఆ ఫామ్స్ సీరియల్‌లో ఉన్నవాటిని తాము తత్కాల్ టిక్కెట్లు జారీ చేస్తున్నామని చెప్తుంటారు.



ఇంటి యజమానులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

తాళం వేసిన ఇంటిని దోచారు

49 కాసుల బంగారం చోరీ

పెనుగొండ, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ఇంటికి తాళం వేసి షిర్డీ యాత్రకు వెళ్లి తిరిగి వచ్చే సరికి దొంగలు ఉన్నదంతా దోచుకెళ్ళారు. ఏకంగా 49 కాసుల బంగారు ఆభరణాలను దోచుకెళ్లిపోయారు. పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం వెనుక నివాసం ఉంటున్న గుబ్బల లక్ష్మీనారాయణ ఈ నెల 17న షిర్డీ వెళ్ళారు. తిరిగి శుక్రవారం ఇంటికి చేరుకున్నారు. ఇంటి కి చేరుకునే సరికి బీరువా బద్దలు కొట్టి ఇంటిలోని సామగ్రి, బీరువాలోని సామాగ్రి చిందరవందరగా పడి ఉండటంతో హడలిపోయారు. బీరువాలో బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రాయుడు విజయ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ కె. గంగాధర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం 49 కాసులు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నరసాపురం డీఎస్పీ జి. శ్రీవేద చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

అక్రమార్జనకు నకిలీ నోట్లను ఎంచుకున్నారు..

తొమ్మిది మంది ముఠా అరెస్టు.. 352 నోట్లు, ప్రింటింగ్ మిషన్ స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విశ్వనాథ్

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు దొంగనోట్ల ముద్రణే మేలని దొంగనోట్లు ప్రింట్ చేసి మారుస్తున్న ముఠాను తాడేపల్లిగూడెం పోలీసులు అరెస్ట్ చేసి వారినుంచి దొంగనోటట్లు, ప్రింటింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ డి.విశ్వనాథ్ శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచుగుంటకు చెందిన పులపాక సాంబశివ అలియాస్ సాంబ కొంత మందితో కలిసి ముఠాగా ఏర్పడి దొంగనోట్లను మారుస్తున్నారు. ముఖ్యంగా పెట్రోల్ బంకులు, మద్యం దుకాణాల్లో దొంగనోట్లు మారుస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందడంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ నిఘాలో సాంబశివతోపాటు అంబేడ్కర్ కోనసీమజిల్లా ఆత్రేయపురానికి చెందిన వెలగదుర్తి జ్యోతి సాయి, చింతా వర ప్రసాద్, భీమవరం మండలం రాయలంకకు చెందిన ఏలూరి వెంకట సత్యనారాయణ, గోపాలపురం మండలం గోపవరంకు చెందిన పూలపల్లి చిన్నబాబు, దెందులూరు మండలం కొత్తగూడెంకు చెందిన కాళి సుబ్బరాజు, కృష్ణాజిల్లా బాపులపాడుకు చెందిన బొడ్డు శ్రీధర్, హనుమాన్ జంక్షన్‌కు చెందిన నల్ల ప్రసాద్, రాయవరంకు చెందిన వాసంశెట్టి రఘురాంలను అరెస్టు చేశారు. వారితో పాటు 352 నకిలీ 500 నోట్లు, కంప్యూటర్, ప్రింటర్, ప్రింటింగ్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ముఠాను పట్టుకున్న సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై నాగరాజు, బాదం శ్రీను, సిబ్బందిని అభినందించారు.

దొంగ నోట్ల ముద్రణకు చైనా సామగ్రి

» కలర్స్ సెక్యూరిటీ పేపర్‌ల దిగుమతి » ఢిల్లీ కస్టమ్స్ అధికారుల అలర్ట్‌తో గుట్టురట్టు » నరసాపురానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ అరెస్టు » సెక్యూరిటీ పేపర్‌లు, ప్రింటర్‌ల స్వాధీనం

నరసాపురం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): చైనా నుంచి కలర్ సెక్యూరిటీ పేపర్స్ దిగుమతి చేసుకుని ఆధునిక ప్రింటర్‌లు, స్కానర్‌ల సహాయంతో దొంగ నోట్లు ముద్రించేందుకు ప్రయత్నించిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్‌ను అరెస్ట్ చేసినట్టు నరసాపురం టౌన్ సీఐ యాదగిరి తెలిపారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆశతో దొంగ నోట్లు ముంద్రించి చెలామణి చేయాలని యోచించాడు. ఇందుకు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా చైనా నుంచి సెక్యూరిటీ కలర్ పేపర్‌లను రప్పించాడు. నోట్లు ముద్రణకు ఆధునిక టెక్నాలజీతో ఉండే ప్రింటర్, స్కానర్‌ను కొనుగోలు చేశాడు. గుట్టుగా కొంత పేపర్‌ను వినియోగించి రూ.500 నోట్లను ముద్రించాడు. అయితే ఆనోట్లు సక్రమంగా రాకపోవడంతో పేపర్‌లో లోపం ఉందని వాటన్నింటిని చించివేశాడు. అయితే నిందితుడు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా సెక్యూరిటీ పేపర్‌ను దిగుమతి చేసుకున్న విషయాన్ని ఢిల్లీ కస్టమ్స్ అధికారుల నోటీసుకు వచ్చింది. వెంటనే ఢిల్లీ అధికారులు విజయవాడ కస్టమ్స్ అధికారులను అలర్ట్ చేశారు. సీనియర్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారి నాగభూషణం ఆధ్వర్యంలో ఒక బృందం నరసాపురం వచ్చి పోలీసుల సహాయంతో నిందితుడు గృహంలో సోదాలు జరిపారు. ప్రింటింగ్ సామగ్రితోపాటు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని నిందితుడుని అరెస్ట్ చేసినట్టు సీఐ యాదగిరి తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ముత్యాల రావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



నిందితుడిని అరెస్టు చేసి విలేకరులకు వివరాలు చెబుతున్న సీఐ యాదగిరి

1,13,683 బర్డ్ ఫ్లూ కోళ్లు, 1,63,780 గుడ్లు ఖననం

ఉంగుటూరు, ఫిబ్రవరి 21: ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామంలో వెంకట మణికంఠ పౌల్ట్రీస్‌లో 20 రెస్క్యూ రెస్పాన్స్ టీంలు ఈ నెల 13 నుంచి శుక్రవారం వరకు పనిచేస్తున్నాయని ఇన్‌చార్జి జే.డి.టి.గోవిందరాజు తెలిపారు.బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిన ప్రాంతంలో లక్షా 13,683 కోళ్లను ఖననం చేశామని వివరించారు. ఇదే సందర్భంలో లక్షా 63,780 కోడి గుడ్లను స్థానిక పౌల్ట్రీలో పాతి పెట్టామని తెలిపారు. మేతకు సంబంధించి సుమారు లక్షా 79,840 కిలోల దాణాను ఖననం చేశామని తెలిపారు.



కారు నడుపుతుండగా ఫిట్స్ తప్పిన ప్రమాదం

ఏలూరు క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : కారు నడుపుతున్న వ్యక్తికి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో కారు అదుపు తప్పి పార్కింగ్ చేసిఉన్న మోటారు సైకిళ్లను ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు మోటారు సైకిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఒక వ్యాగనార్ కారు శుక్ర వారం మధ్యాహ్నం ఫైర్ స్టేషన్ వైపు నుంచి ఓవర్ బ్రిడ్జి కింద వెళుతుండగా ఒక రెస్టారెంట్ ఎదురుగా పార్కు చేసిఉన్న మోటారు సైకిళ్లను ఆ కారు ఢీ కొంది. అయితే కారు నడిపే వ్యక్తికి ఫిట్స్ రావడంతో నెమ్మదిగా వెళ్తున్న ఆ కారు మోటారు సైకిల్‌ను ఢీకొని ఇంజన్ ఆగిపోయింది. ఆ కారు నడుపుతున్న వ్యక్తి తల స్టీరింగ్‌కు తగలడంతో దెబ్బతగిలింది. అక్కడ ఉన్న వారంతా వారిద్దరిని బయటకు తీసి ప్రాథమికంగా సపర్యలు చేశారు. అనంతరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పాక్షికంగా దెబ్బతిన్న వాహనాలకు తాము సొమ్ములు చెల్లిస్తామని ఆ కారుగల వారు చెప్పడంతో ఎలాంటి ఫిర్యాదు లేకుండా వెళ్ళిపోయారు. మధ్యాహ్నం కావడంతో అక్కడ ఎవ్వరు జనం లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లు అయింది.

కాంట్రాక్టు ఉద్యోగి అనుమానాస్పద మృతి

భీమడోలు, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): భీమడోలు ప్రభుత్వ ఆసుపత్రిలో అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్న తల్లిబోయిన పరమేశ్వరరావు(33) రక్త పరీక్షా కేంద్రంలో మృతి చెంది ఉండగా శుక్రవారం సాయంత్రం ఆసుపత్రి సిబ్బంది గుర్తించి పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని భీమడోలు పోలీసులు తెలిపారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

ఇద్దరు దొంగల అరెస్ట్ రూ. 1.80 లక్షల సొత్తు స్వాధీనం



నిందితుల్ని అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జయసూర్య

భీమవరం క్రైం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసినట్లు భీమవరం డీఎస్పీ ఆర్‌జి జయసూర్య శుక్రవారం తెలిపారు. భీమవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇటీవల భీమవరం మెంటేవారి తోటకు చెందిన ఆంజనేయస్వామి అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళారు. తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు బద్ధలుకొట్టి ఉన్నాయి. బీరువాలో ఉన్న సుమారు 26 గ్రాముల బంగారు, 450 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో ఆంజనేయస్వామి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ నాగరాజు, ఎస్ఐ కిరణ్ కుమార్‌లు సిబ్బందిచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మెంటేవారి తోట బైపాస్ రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానంగా కనిపించడంతో వారిని అరెస్ట్ చేశారు. విచారణ చేయగా వారిద్దరు ఆంజనేయస్వామి నివాసంలో దొంగతనాలకు పాల్పడినట్లుగా తేలడంతో వారి వద్ద 26 గ్రాముల బంగారు వస్తువులు, 450 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసుకు సంబంధించి 28 గ్రాముల బంగారు వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. తాడేపల్లిగూడెం, భీమవరంలలో దొంగతనాలు రెండు కలిపి రూ.1.80 లక్షల సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడినవారు తణుకు ఇందిరమ్మ కాలనీకి చెందిన నగరపు ఈశ్వరరావు (శింగపూడి ఈశ్వరరావు), అలాగే తణుకు పాతూరు గ్రామానికి చెందిన తండాసి కామేశ్వరరావులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈశ్వరరావుపై గతంలో రాజోలు, ఉండ్రాజవరం, అమలాపురం, ఇరగవరం, పెనుమంట్ర తదితర పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లుగా తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ సీఐ రాంబాబు, వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

చాక్లెట్లు తిన్న విద్యార్థినులకు అస్వస్థత

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):చాక్లెట్లు తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన నూజివీడు మండలం సుంకొల్లు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. సుంకొల్లు ఎంపీపీ పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎ.రిషిత, ఎ.నిషిత, కె.రేష్మి, జి.లక్ష్మి, ఎస్.వైష్ణవిలు పాఠశాల సమీపంలో గల కిరాణా కొట్టులో చాక్లెట్లను తీసుకున్నారు. అనంతరం విద్యార్థినిలు కడుపునొప్పికి గురై అస్వస్థతకు గురవ్వడంతో గమనించిన పాఠశాల సిబ్బంది నూజివీడు ఏరియాఆసుపత్రికి తరలించారు. విద్యార్థినిల ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



చికిత్సపొందుతున్న విద్యార్థినులు

శ్రీశైలానికి సూపర్ లగ్జరీ బస్సులు

భీమవరంటౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా భీమవరం డిపో నుంచి 24, 25 తేదీల్లో శ్రీశైలానికి సూపర్ లగ్జరీ సర్వీసులను నడుపుతున్నట్టు భీమవరం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి తెలిపారు. ఆ తేదీల్లో సాయంత్రం 4గంటలకు బస్ కాంప్లెక్స్ నుంచి నడుపుతున్నామని, ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. పెద్దలకు రూ. 730, పిల్లలకు రూ. 370గా టిక్కెట్టు ధర నిర్ధారించామన్నారు. రిజర్వేషన్ వివరాల కోసం 9666089036, 7382924754, 08816 239100కు ఫోన్ చేయాలన్నారు.

రేపు ట్రస్టు ఆస్పత్రికి నరాల స్పెషలిస్టు రాక

పెంటపాడు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అలంపురం ట్రస్టు ఆసుపత్రి కి ఈ నెల 23న విజయవాడ నుంచి ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ తీగల రమేష్ వస్తారని ట్రస్టు చైర్మన్ కొలనువాడ పెదబ్బురాజు తెలిపారు. తల, మెదడు, వెన్నెముక, నరాల సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఖాళీ బిందెలతో నిరసన



భీమవరం టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలో బైపాస్ రోడ్ రైల్వే గేట్ వద్ద ఉన్న నరసయ్య అగ్రహారం నాలుగో వార్డు ప్రజలు తాగునీటి కోసం శుక్రవారం రోడ్డెక్కారు. ఖాళీ డ్రమ్ములు, బిందెలతో నిరసన తెలిపారు. కౌన్సిలర్లుగా తాము తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు, నాయకులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని వారం రోజులకు వచ్చే ట్యాంకర్ నీటిని నిల్వ ఉంచుకుని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. తక్షణమే అధికారులు స్పందించి కుళాయిల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

42 లక్షల పనిదినాలు లక్ష్యం

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకం ద్వారా ప్రతి రోజూ 10 వేల్, వేసవిలో 15 వేల పనిదినాలు కల్పించడమే లక్ష్యమని డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు పేర్కొన్నారు. కృష్ణాయపాలెం, నవాబుపాలెం గ్రామాల్లో శుక్రవారం ఉపాధిలో మంచినీటి చెరువుల తవ్వకం పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 42 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉద్యాన పంటలకు లక్షా 20 వేల నుంచి 2 లక్షల వరకూ మొక్కలు అందిస్తామన్నారు. కూలీలకు కనీస వేతనం రూ. 300 వచ్చేలా చేస్తున్నామన్నారు. సర్పంచ్ మద్దుకూరి గంగాభవాని ధనరాజు, బేతపూడి సుబ్బలక్ష్మి వెంకటేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో వెంకటేష్ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు రానివ్వద్దు : ఏఎస్పీ

ఆచంట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ ఆచంటేశ్వరుని సన్నిధిలో ఈ నెల 24 నుంచి జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఏఎస్పీ బి. భీమారావు అన్నారు. శుక్రవారం ఆచంటలో శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. మహాశివరాత్రి రోజున అలాగే రథోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొననున్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలన్నారు. శివరాత్రి ఐదు రోజులు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఎస్‌ఐ కట్టా వెంకట రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ గుణ్ణేశ్వరరావు, తదితరులున్నారు.

వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణకు 24న ధర్నా

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 24న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానికంగా శుక్రవారం గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ కార్మికులకు ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులోని వివిధ సంక్షేమ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి ఆదినారాయణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ బకాయిలు విడుదల చేయాలి

భీమవరం అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నిర్మాణ బకాయిలను తక్షణం విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్వీ గోపాలన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చింతకాయల బాబూరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ హయాంలో ఇళ్ళు కట్టుకున్న పేద గోదును వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణ బకాయిలు తక్షణం విడుదల చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రూట్స్‌లో సైన్స్ దినోత్సవం

తణుకు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సైన్సు అవగాహన సదస్సులు విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కెల్లీశ్వర సాయి అన్నారు. శుక్రవారం రూట్స్ స్కూల్లో సైన్సు దినోత్సవం పురస్కరించుకుని 8, 9 తరగతులు విద్యార్థులకు సైన్సు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిపుణుల నుంచి సైన్సు ప్రయోగాలు నేర్చుకోవడానికి, అనుభవాన్ని పొందేందుకు అద్భుత అవకాశం అన్నారు. రూట్స్ ప్రిన్సిపల్ ఎలిజబెత్‌రాణి, డైరెక్టర్లు బివిద్యాకాంత్, సుదాకర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: ఆర్డీవో

పాలకొల్లు అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నరసాపురం ఆర్డీవో, పాలకొల్లు పురపాలక సంఘం ప్రత్యేకాధికారి దాసి రాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలో రామగుండం పార్కు, కైలాస వనం పనులను ఆయన పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ బి. విజయ సారథి, డీఈఈ కె. రాజ్ కుమార్, ఏఈఈ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాలి: కలెక్టర్

పాలకోడేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రైతులు సామూహిక ఎలుకల నిర్మూలన విషయ ఎరిగి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నాగరాణి తెలిపారు. శృంగవృక్షంలో కలెక్టర్ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని రైతులతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ సుమారు 2200 కేజీల విషపు ఎర మందును 14 గ్రామాల్లోని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎలుకలు నిర్మూలించి పంట కాపాడుకోవాలి

మొగల్తూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వరి చేలలో ఎలుకలు నిర్మూలించి రైతులు తమ పంట దిగుబడులు కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామన్నపాలెం పంచాయతీ పలుపెద్దిరిపోట వద్ద రైతు భరోసా కేంద్రంలో బ్రోమోడయోలిన్ మందును రైతులకు పంపిణీ చేశారు. ఈ మందును పంట కాలువలో వాడటం వల్ల సత్ఫలితాలు ఉంటాయన్నారు. జిల్లా వనరుల కేంద్ర ఏవో బాల, మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్, నీటిసంఘ ఉపాధ్యక్షుడు కృష్ణ, సర్పంచ్ ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

పాలకొల్లు అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద రీజియన్‌లోని బ్రాంచ్‌ల సిబ్బంది శుక్రవారం సాయంత్రం సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ వారంలో 5 రోజుల పని దినాలు అమలు చేయాలని, బ్యాంక్‌లో తగినంత సిబ్బందిని నియమించాలని, బ్యాంకుల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, జెట్ సోర్సింగ్ సిబ్బంది నియామకాలు ఆపివేయాలని డిమాండ్ చేశారు.

తణుకు: తమ సమస్యలు పరిష్కరించాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం తణుకు కెనరా బ్యాంకు వద్ద జరిగిన సమావేశంలో ఉద్యోగులను నియమించాలని, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారానికి ఐదు పనిదినాలు కోరారు. ఉద్యోగులు డి. ప్రసాద్, పి. వీరభద్రరావు, చరణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ అధ్యాపకురాలు వరలక్ష్మికి డాక్టరేట్

భీమవరం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): దంతులూరి నారాయణ రాజు డిగ్రీ కళాశాల (అటానమస్)లో జంతు శాస్త్ర విభాగంలో పని చేస్తున్న వివరలక్ష్మికి ఆచార్య నాగార్జున వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ జి. మోజెస్ తెలిపారు. కళాశాల అసోసియేషన్ పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు డాక్టరేట్ పొందిన వరలక్ష్మిని అభినందించి మాట్లాడారు. తమ కళాశాలలో నాణ్యమైన విద్య అందించడంతో పాటు అధ్యాపకుల వైజ్ఞానికాన్ని పెంపొందించుకునేందుకు పరిశోధనల చేయడానికి ప్రోత్సహిస్తున్న దానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.

నీరు కాదు.. సొమ్ము వృథా!

» కాల్వ నుంచి తోడుతున్న నీరు సగం కాల్వలోకే » పర్యవేక్షణ కరువు » వేలుతున్న కరెంటు బిల్లు



కాలువ నుంచి మోటారు ద్వారా చెరువుకు తోడుతున్న నీరు.. సగం కాలువలోకే వెళుతున్న దృశ్యం (పక్క ఫొటో)



ఆకివీడు, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అధికారులు పర్యవేక్షణ కొరవడంతో కరెంటు బిల్లులు పే లుతోంది. మినీ బైపాస్ రోడ్‌లోని వెంకయ్య వయ్యేరు కాలువ నుంచి ఆనాల మంచినీటి చెరువుకు నీటిని మోటారు ద్వారా తోడుతున్నారు. వెంకయ్య వయ్యేరు నుంచి 80 మీటర్ల దూరంలో ఉన్న ఆనాల చెరువుకు మోటారుతో పది అంగుళాల పైపు ద్వారా నీటిని తరలిస్తున్నారు. అయితే సుయ్య కండీ పగిలిపోవడంతో సగం నీరు తిరిగి కాలువలోకే వెళుతోంది. చెరువు నింపుకోవడానికి చాలా సమయం పడుతోంది. జనవరి నుంచి జూలై వరకూ మోటారు ద్వారా నీటిని తోడవలసి ఉంటుంది. జనవరిలో ఈ మోటారుకు కరెంటు బిల్లు రూ.28 వేలు వచ్చినట్టు సమాచారం. దీనిని బట్టి చూస్తే నెలనెలా నగర పంచాయతీ ధనం ఎంత నీటి పాలౌతుందో అర్థమవుతుంది. పర్యవేక్షణ లోపంతో ఇటువంటి వృథా ఖర్చులు అనేకం ఉన్నట్టు తెలుస్తోంది.



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న వైద్యాధికారి వెంకటేష్

మాధవరం పీహెచ్‌సీకి జాతీయ అవార్డు

తాడేపల్లిగూడెం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం మండలం మాధవరం పీహెచ్‌సీకి జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణి చేతుల మీదుగా పీహెచ్‌సీ వైద్యులు ఎవి. వెంకటేష్ అందుకున్నారు. గత జులైలో కేంద్ర పర్యవేక్షణ బృందం పీహెచ్‌సీలో వసతులు, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించిన అనంతరం ఈ అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా వైద్యుడు వెంకటేష్ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు లభించిందన్నారు.

వయోవృద్ధుల జాతీయ సదస్సుకు జిల్లా ప్రతినిధులు

తణుకు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత వయోవృద్ధుల సంక్షేమ సంఘం 22వ జాతీయ సమావేశానికి జిల్లా నుంచి పలువురు ప్రతినిధులు హాజరవుతున్నట్టు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అడ్డాల సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఉదయ్‌పూర్‌లో జరిగే జాతీయ సమావేశాలకు జిల్లా నుంచి 49 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. వృద్ధుల సమస్యలు, ప్రభుత్వం అందించే పథకాల్పై చర్చిస్తారన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఆచంట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆచంట ప్రభుత్వ ఐటీఐలో కంప్యూటర్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వీవీ సత్యనారాయణ రాజు తెలిపారు. వచ్చే నెల 3 నుంచి కళాశాల స్కిల్‌హబ్‌లో ఈ కోర్సును ప్రారంభిస్తామని, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అంది స్తామని, ఆసక్తి గల వారు కళాశాల స్కిల్‌హబ్‌లో నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 63049 22617కు సంప్రదించాలని కోరారు.

పారిశుధ్యం మెరుగుపరచండి

నరసాపురం టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమారి ఆదేశించారు. శుక్రవారం పలు వార్డుల్లో చెత్త సేకరణను పరిశీలించారు. డ్రెయినేజీల్లో సిల్ట్ తీయాలని, దోమలు ప్రబలకుండా చూడాలన్నారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పంటకాల్వకు నీటి విడుదల

నరసాపురం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నరసాపురం, మొగల్తూరు మండలాలను నిడదవోలు పంట కాల్వల ద్వారా శుక్రవారం నీటిని విడుదల చేసినట్టు ఇరిగేషన్ డీఈ వెంకటనారాయణ తెలిపారు. రెండో పంటకు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేలు తడవగానే పక్క పొలాలకు నీటిని అందించాలన్నారు. ఎక్కడైనా మోటార్లతో నీటి చౌర్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సిమెంటు బెంచీల వితరణ

యలమంచిలి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): యలమంచిలి కాప సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలో శ్మశాన వాటికలో రూ.16 వేలు విలువచేసే నాలుగు సిమెంట్ బెంచీలను వేయించారు. కూటమి నాయకుడు చెరుకూరి అంజిబాబు మాట్లాడుతూ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. క్లబ్ అధ్యక్షుడు జక్కంపూడి మదన్, కార్యదర్శి యేడుకొండ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానవత ఆర్థిక సాయం

తణుకు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తణుకు మానవత ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థిని తమ్మినేని నవ్యశ్రీ సాయి తేజస్వినికి ఫీజు నిమిత్తం రూ. 20వేలు శుక్రవారం రోటరీ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో అందజేసారు. మానవత ప్రతినిధులు కె.రాధా పువ్వాడ, జిల్లా శాంతి రాష్ట్రో చైర్మన్ గమిని రాంబాబు, బొల్లం కాశీ, ఆక్కిన కాశీ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో శ్యాంబాబు ప్రతిభ

పోడూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని క్రియేటివ్ ఫైన్ ఆర్ట్ అకాడమీ జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో పెనుమదానికి చెందిన నేలపూడి శ్యాంబాబు 4వ బహుమతికి ఎంపికయ్యారు. గుంటూరులో జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా ఆర్ట్ అసోసియేషన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తన్నీరు చేతుల మీదుగా శ్యాంబాబు అవార్డును అందజేసి సత్కరించారు.

సర్పంచ్‌ల సంబరాలు

గణపవరం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): గణపవరం మండలంలోని సర్పంచ్‌ల తమ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వల్లూరులో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. గ్రామాభివృద్ధికి పాటుపడతామన్నారు. మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ముత్యాల వేణు ఆధ్వర్యంలో వహించారు.

పరభాష వద్దు.. మాతృభాషే ముద్దు..

ఘనంగా మాతృభాషా దినోత్సవం



భీమవరంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

భీమవరం టౌన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగుభాష ప్రపంచ భాషల్లోకెల్లా గొప్పదని కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మెండే హరనాథ్ బాబు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవ ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రచయిత, సాహితీవేత్త సీహెచ్ గంగాధరరావు మాట్లాడుతూ తెలుగు భాషను వదలి పరభాషా వ్యామోహంలో పడటం సరికాదన్నారు. అరసవల్లి సుబ్రహ్మణ్యం, సిహెచ్‌వివి ప్రసాద్, నంను శ్రీవల్లి, చెరుకువాడ రంగసాయి తదితరులు మాట్లాడారు. వివిధ కళాశాలలు, పాఠశాలల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

మాతృ భాషను కాపాడుకోవాలి

తణుకు రూరల్: మాతృభాషను కాపాడుకోవాలని పైడిపర్రు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎం. ఏడుకొండలు చెప్పారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

భాషతో తెలిసే సంస్కృతి, సంప్రదాయాలు

తణుకు: సంస్కృతి సంప్రదాయాలు భాషతోనే తెలుస్తాయని ఎస్కేఎస్డీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ యు. లక్ష్మీనందరీరాయ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవించాలని చెప్పారు. తెలుగు అధ్యాపకులు పి.శివ ప్రసాద్ పాల్గొన్నారు.

మాతృభాష మరవద్దు..

ఆకివీడు రూరల్: పర భాషలు మన జీవన విధానం లో భాగమే తప్ప మాతృ భాషను విస్మరించడం సరి కాదని శతక పద్యకర్త, కవి, తెలుగు భాషోపాధ్యాయులు పెంకి విజయకుమార్ అన్నారు. దుంపగడప జడ్పీహైస్కూల్‌లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. వివిధ అవసరాల కోసం పరభాషలను ఉపయోగించుకోవచ్చే తప్ప, జాతి మనుగడకు అవసరమైన మాతృభాషను నిర్లక్ష్యం చెయ్య కూడదని అన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ బహుమతులు అందజేశారు.

భాషను కాపాడుకోవడం అందరి కర్తవ్యం

ఆచంట: ఆచంట వేమవరం హైస్కూలులో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పద్యాలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు, పుస్తకాలు అందించారు. తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని వక్తలు ఉద్బోధించారు. హెచ్ఎం పి.జై. సుదాకర్‌రావు, తెలుగు పండిట్ బండి ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ గుత్తుల చిరంజీవి పాల్గొన్నారు.

మాతృభాషను పరిరక్షించుకోవాలి..

పాలకొల్లు అర్బన్: మన గుర్తింపుకు, సంస్కృతికి మూలం మాతృభాషేనని, అందువల్ల మాతృభాషను పరిరక్షించుకోవాలని ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజ రాజేశ్వరి అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య వెలువోలు నాగరాజ్యలక్ష్మి మాట్లాడు తూ బాలలకు ప్రాథమిక స్థాయిలో తెలుగు భాషను నేర్పడం తప్పనిసరిచేయాలన్నారు. విద్యార్థులకు కవితలు, గేయాలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

ఉండి: తెలుగుభాష చెన్నుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎన్ఆర్‌పీ అగ్రహారం హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం దాసరి సునీల్ అన్నారు. శుక్రవారం హైస్కూలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



పైడిపర్రులో పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి



భీమవరంలో అధ్యాపకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

ఎమ్మెల్సీగా రాజశేఖరానికి పట్టం కట్టాలి

» కూటమి నాయకుల విస్తృత ప్రచారం

భీమవరం అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పీసీసీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు. భీమవరం కేజీఆర్ఎల్ కాలేజీ, సీఎస్ఎన్ కళాశాలల్లో రాజశేఖరానికి మద్దతుగా పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీడీపీ భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞానులైన అధ్యాపకులు, సిబ్బంది రాజశేఖరాన్ని గెలిపించాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు, టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, జనసేన జిల్లా కార్యదర్శి నరసాపురం పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త చంద్రశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారం లేదు : ఆరిమిల్లి

తణుకు రూరల్: గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. శుక్రవారం పైడిపర్రులో ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరాన్ని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సీఎం చెప్పారని తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

అత్తిలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ అత్తిలి మండల అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు కోరారు. రాష్ట్రాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సహకరిస్తున్న ప్రధానికి సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు.

యలమంచిలి: ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరాన్ని గెలిపించాలని మండలంలోని చించినాడ, యలమంచిలి, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, ఏనుగువానిలంక, బాడవ, కలగంపూడి గ్రామాల్లో కూటమి నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనం నాని, తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రుద్రరాజు సత్యనారాయణరాజు, చిలుకూరి శ్రీనివాస్, బొప్పన హరికిషోర్, కాసా సత్యకడలి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం రూరల్: కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర విజయం కోసం శుక్రవారం కూటమి నాయకులు మల్లవరం, సరిపల్లి, లిఖితపూడి, కొప్పర్రు, కే బేతపూడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల్ని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును రాజశేఖరానికి వేయాలని కోరారు. ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: నిరుద్యోగ సమస్యపై గళం వినిపించే రాజశేఖరాన్ని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని కూటమి నాయకులు పెనుమంట్ర మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. టీడీపీ బీసీ సెల్ నాయకుడు కడలి ఏడుకొండలు, నీటి సంఘ ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.



కింద కుర్చుని గ్రామసభను నిర్వహిస్తున్న కలెక్టర్

పక్కా భూ రీ సర్వేకే గ్రామసభలు

జిల్లా కలెక్టర్ నాగరాణి

పాలకోడేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఆ మోదయోగ్యమైన భూ రీసర్వే చేపట్టేందుకే గ్రామసభలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ నాగరాణి అన్నారు. శుక్రవారం శృంగవృక్షంలో భూ రీసర్వేలో లోటుపాటులను తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలో కలెక్టర్ ఆదిశారులతో కలిసి పాల్గొన్నారు. గ్రామసభలో పాల్గొన్న రైతులతోపాటు కలెక్టర్ కూడా కింద నేలపై వరిచిన బరకంపై కూర్చుని గ్రామసభను నిర్వహించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించి అభ్యంతరాలు తావులేని వాస్తవ రికార్డులను రూపొందించడమే లక్ష్యమన్నారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికచేసి తొలివిడత రీసర్వే ప్రారంభించడం జరిగిందన్నారు. శృంగవృక్షంలో 15 రోజులుగా రీసర్వే జరుగుతున్నదని, వాస్తవ భూమి లెక్కలు నిర్ధారించుకున్న అనంతరం వ్యక్తిగతంగా భూమి కొలతలను రైతుల సమక్షంలోనే నిర్వహిస్తామని తెలిపారు. భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ ఎస్‌ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం రూరల్: మల్లవరంలో రీసర్వే పక్కాగా జరగాలని ఆర్డీవో దాసి రాజు ఆదేశించారు. శుక్రవారం రీసర్వేను పరిశీలించారు. రైతుల భూములకు సరిహద్దులు గుర్తించి రికార్డులను ఆయనికరించేందుకే ప్రభుత్వం ప్రయోగాత్మకంగా రీ సర్వే ప్రక్రియ చేపట్టిందన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యాజమానులకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాజరాజేశ్వరి, ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో స్వామి పాల్గొన్నారు.

అత్తిలి: అత్తిలిలో జరుగుతున్న రీ సర్వేను తాడేపల్లిగూడెం ఆర్డీవో కతీబ్ కౌసర్ బానుశ పరిశీలించారు. అత్తిలిలో 5 వేల 4 వందల ఎకరాలకు రీ సర్వే జరుగుతున్నట్టు తహసీల్దార్ దశక వంశీ వివరించారు. సర్వే అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెర్వు అభివృద్ధి పనులు ప్రారంభం

ఉండి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆదేశాలతోనే గ్రామంలోని మంచినీటి చెరువు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని సర్పంచ్ కేశన కాంతికుమారి బలరామరాజు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కేశన యాదగిరి, తోట రాములు అన్నారు. శుక్రవారం పాములపర్రులోని మంచినీటి చెరువు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల

సంక్షేమంతోపాటు అభివృద్ధి: నిమ్మల

పోడూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. రూ.126 కోట్లతో చేపట్టిన వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను, మరో రూ.1.56 కోట్లతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకం పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వంతెన అప్రోచ్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకుండా గాలి కొదిలేసిందన్నారు. త్వరలో పూర్తి చేసి వంతెనపై రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ దేవర ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, పాలకొల్లు డీసీ వైస్‌చైర్మన్ దేవర శ్రీరామకోటి మోహన్, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

దుర్గమ్మకు గాజుల ఉత్సవం

కాళ్ల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కోమటిగుంట లోని దుర్గమ్మవారికి శుక్రవారం మాఘ ఆష్టమిని పురస్కరించుకుని గాజుల ఉత్సవం నిర్వహించారు. సుమారు 50 వేల గాజులతో అమ్మవారిని అలంకరించారు. ఆలయ అర్చకులు పవన్ కుమార్ పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త రామాంజనేయులు దంపతులు పాల్గొన్నారు.

పాలకొల్లు అర్బన్: స్థానిక యడ్ల బజారులోని శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు జరిగాయి. భక్తుల అద్దాల మహాలక్ష్మీకుమార్, కుసుమ కుమారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 800 మందికి ఆలయంలో అన్న సమారాధన నిర్వహించారు. ఈవో సతీష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

భీమవరంటౌన్: పంచారామ క్షేత్రమైన గునుపూడి లోని సోమేశ్వరస్వామికి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేశారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.

గణపవరం: గణపవరంలోని వెంకయ్య వయ్యేరు ఒడ్డున గల షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో వైభవంగా సాయి సత్యవ్రతాలు నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త కరిరంగరాజు నేతృత్వంలో మహిళలు వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం బ్రహ్మశ్రీ సత్యనారాయణ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. శనివారం ఉదయం భారీ అన్నసమారాధన జరగనుంది. ఆలయ చైర్మన్ వేగేశ్న సుబ్బరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. బాబాకు పల్లకీ సేవ నిర్వహించారు.